# ప్రచారంలో సోషల్ మీడియానే

# కింగ్ మేకర్



## విమర్శలు వదలి.. అభివృద్ధిని ప్రజలకు పంపండి..

- రేగన్న గెలుపులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి
- ప్రచారంలో కీలక భూమిక సోషల్ మీడియానే
- ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి
- రేగన్న చేసిన అభివృద్ధి పనులు ప్రతి గడపకూ చేరాలి
- సోషల్ మీడియా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కర్నే మురళి
- కరకగూడెం మండలం సోషల్ మీడియా ప్రత్యేక సమావేశం
- మండలంలో 14 బూత్ స్థాయిలో సోషల్ మీడియా కమిటీ ఎంపిక
- పినపాక మండల సమన్వయకర్తలుగా మైపా ముకుందరావు, సిద్ది సునీల్ నియామకం



కరకగూడెం, అక్టోబర్30(కెరటం ప్రతినిధి)

ఎన్నికల ప్రచారంలో సోషల్ మీడియానే కింగ్ మేకర్ అని, ప్రత్యర్థుల విమర్శలు వదలిపెట్టి బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధిని ప్రజలకు చేరవేయాలని, రేగన్న గెలుపులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్రచారంలో కీలక భూమిక సోషల్ మీడియానేనని, తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్‌నే హ్యాట్రిక్ సీఎం అని, బీఆర్ఎస్ పార్టీ గెలుపులో ప్రతి ఒక్క కార్యకర్తా సైనికుడిలా పనిచేయాలని, రేగన్న చేసిన అభివృద్ధి పనులు ప్రతి గడపకూ చేరాలని సోషల్ మీడియా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కర్నే మురళి అన్నారు. కరకగూడెం మండలం సోషల్ మీడియా ప్రత్యేక సమావేశం సోమవారం కరకగూడెం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రావులో సోమయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. కరకగూడెం మండలంలో ఉన్న 14 బూత్‌లలో బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా బూత్ స్థాయి అధ్యక్షులుగా మైపా ముకుందరావు, సిద్ది సునీల్‌ను నియమించారు. ముందుగా ఈ ముప్పై రోజులు రేగన్న గెలుపుకోసమే మా ఆరాటం.. మా పోరాటం సోషల్ మీడియా ప్రచారంలో నేటి నుంచి ఒకపై యుద్ధమే..అన్న ప్రతిజ్ఞను సోషల్ మీడియా సభ్యులతో చేయించి సోషల్ మీడియా వారియర్స్‌లో ఉత్సాహాన్ని నింపారు.

అనంతరం కర్నే మురళి మాట్లాడుతూ.. రేగన్న సొంత మండలమైన కరకగూడెంలో భారీ మెజార్టీ లక్ష్యంగా సోషల్ మీడియా వారియర్స్ పనిచేయాలని, మండలంలో బీఆర్ఎస్ పార్టీ అత్యంత బలంగా ఉందని, కేవలం బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి ఫలాలను మాత్రమే ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. రేగన్న గెలుపుకోసమే మా ఆరాటం.. మా పోరాటమని, రాబోవు ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే అధికారమన్నారు. ప్రతి బూత్ స్థాయికి చేరేలా ప్రణాళిక సిద్ధం చేయాలని, బీఆర్ఎస్ మ్యానిఫెస్టోనే విజయభావుటా ఎగురవేయడానికి మూలకారణమని, మ్యానిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. పినపాక నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు చేరువ చేయాలని, ఈ నెల రోజులు ప్రధాన భూమిక పోషించాలన్నారు. రాబోవు ఎన్నికల్లో సోషల్ మీడియాదే కీలక పాత్ర అన్నారు. పినపాకలో రేగన్న గెలుపే లక్ష్యంగా శ్రమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేగా కాళిక, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొమరం రాంబాబు, యూత్ ప్రెసిడెంట్ గుడ్ల రంజిత్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ కటకం లెనిన్, సోషల్ మీడియా అధ్యక్షులు చిట్టిమళ్ల ప్రవీణ్, సోషల్ మీడియా వారియర్స్ రామటెంకి పూర్ణ చంద్రశేఖర్, గిద్దె సాయి కిరణ్, గాందెర్ల సతీష్, ఊకె నరేష్, ధర్మారపు సంతోష్, నరేందర్, శ్రీనివాస్, శ్యామ్, ప్రకాష్, శ్రీను, సూర్యం, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.







